# అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రం ఉత్తరాషాడ నక్షత్రంలో ఆలయంలో దివ్య పడిపూజ.

**ఆలయంలో ప్రతినెల ఉత్తరాషాడ నక్షత్రంలో పడిపూజ కార్యక్రమం.**
**పడిపూజ నిర్వహణ ఆలయ అర్చకులు దేవేష్ మిశ్రా.**



నర్సంపేట జూన్ 4 (వుదయం ప్రతినిధి) నర్సంపేట పట్టణం శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణం యందు ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా ఆధ్వర్యంలో ఉత్తరాషాడ నక్షత్రంలో అయ్యప్ప స్వామి జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి సేవకులు తక్కలపల్లి ప్రభాకర్ రావు లక్ష్మి, బాదం అనిల్ కుమార్ ఇందు దంపతులు కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో పాల్గొని స్వామివారికి అభిషేకాలు చేస్తూ మహా పడిపూజ కార్యక్రమం నిర్వహిస్తూ కార్యక్రమం లో భాగంగా అన్నాదానం నిర్వహించినారు. ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ మాట్లాడుతూ శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఆరవ(06) ఉత్తరాషాడ నక్షత్రం సందర్భంగా ఆలయంలో అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి ఘనంగా అభిషేకాలు దివ్య పడిపూజ నిర్వహించగా భక్తులు స్వచ్ఛంద దాతలుగా పాల్గొనడం అయ్యప్ప దివ్యదర్శనం గా భావిస్తూ దాతలు తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో స్వామివారి పూజలో పాల్గొని 18 కలశాలపై పసుపు కుంకుమ పుష్పాల టెంకాయల మంగళ జ్యోతులతో పూజలు నిర్వహించగా స్వామివారి పంచలోహ విగ్రహాన్ని శిరస్సుపై ధరించి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ పదినెట్టాంబడి పై ఆశన్నం చేయగా అర్చకులు దేవిష్ మిశ్రా బృందం పూజలు నిర్వహిస్తూ స్వామివారికి నైవేద్యం సమర్పించి భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు. వచ్చే నెల జూలై మాసంలో తేదీ 02 బుధవారం మరియు 29 మంగళవారం రోజులలో ఉత్తరాషాడ నక్షత్రం సందర్భంగా అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు జరుపబడునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, ఆలయ స్థలదాతలు, విశిష్ట దాతలు, నిత్య అన్నదాతలు, శ్రీరాం ఈశ్వరయ్య, ఇరుకుల్ల వీరలింగం, వంగేటి గోవర్ధన్, భూపతి లక్ష్మీనారాయణ, బండారుపల్లి చెంచారావు, ఇరుకుల్లా శ్రీనివాస్, మాధవ్ శంకర్, దొడ్డ వేణు, మల్యాల రాజు, రాజశేఖర్, మల్యాల ప్రవీణ్, మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# టాటా స్టార్టింగ్ బంధన్ బ్యాంకుల వేధింపులతో ఆత్మహత్యకు పాల్పడిన మహిళ.

చర్యలు తీసుకోవాలని సిపిఐ డిమాండ్.



సత్తుపల్లి మే 4 (వుదయం ప్రతినిధి) టాటా స్టార్టింగ్ బంధన్ ప్రైవేట్ బ్యాంకు సిబ్బంది వేధిస్తున్నారని వేంసూరు మండలానికి చెందిన ఒక మహిళ ఆత్మహత్య కు పాల్పడింది . వేంసూర్ ప్రభుత్వ హాస్పిటల్లో చికిత్స పొందుతుందని దీనికి కారణమైన ప్రైవేట్ బ్యాంకులపై చర్యలు తీసుకొని కారణమైన అధికారులపై కేసు నమోదు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. రజియా బేగం టాటా స్టార్టింగ్ బంధన్ బ్యాంకుల వద్ద అప్పు తీసుకుని నెలల సక్రమంగానే చెల్లిస్తుందని ఈ మధ్యకాలంలో ఆమెకు అనారోగ్యం కారణంగా ఒక నెల ఈఎంఐ చెల్లించకపోవడంతో ఆమె ఇంటికి చేరుకున్న సిబ్బంది ఆమె ను అసభ్య పదజాలంతో దూషిస్తూ నీవు నీ అప్పు కట్ట లేకపోతే నీవు చచ్చిపోతే ఇన్సూరెన్స్ వస్తుందని అది కంపెనీకి యాడ్ అవుతుందని నీవు సచ్చి అయినా సరే అప్పు కట్టాలని వేధించడంతో ఆమె మానసిక వేదంతో అవమానం తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడిందని ఆమె ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన సిబ్బందిపై అత్యా నేరం కేసు నమోదు చేయాలని దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. రానున్న కాలంలో ప్రైవేటు బ్యాంకులో ఆగడానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ వేంసూర్ మండల నాయకులు కిన్నెర మారయ్య సంతోష్ జాకీర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ప్రభుత్వం ప్రజల వద్దకే పాలనలో రెండో రోజు రావూరు గ్రామంలో బయటపడ్డ అక్రమాలు.

**ప్రభుత్వం గౌడ సంఘానికి ఇచ్చిన నాలుగు ఎకరాల భూమిని గుట్టుచప్పుడు కాకుండా వారి పేరున మార్పిడి చేసుకున్న ఘనులు.**
**అప్పటి గ్రామ రెవెన్యూ అధికారి కస్నా నాయక్ చేతి వాటం.**
**వరంగల్ ఆర్డి ఓ సత్యపాల్ రెడ్డి,తహసీల్దార్ కు వినతిపత్రం ఇచ్చిన గౌడ కార్మికులు.**
**ఆర్ఐ కస్నా నాయక్ పై చర్యలు తీసుకొని భూమి ని గౌడ సంఘం పేరున మార్చాలని వినతి.**





పర్వతగిరి జూన్ 4 ( వుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం రావూరు గ్రామం లో రెండవ రోజు భూభారతి రెవెన్యూ సదస్సులో వరంగల్ ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి హాజరైనారు. వరంగల్ ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి సమక్షంలో పర్వతగిరి తాసిల్దార్ టి వెంకటస్వామి లకు రావూరు గీతా పారిశ్రామిక గౌడ సంఘం కార్మికులు ఆ సంఘం పేరుమీద రిజిస్టర్ అయి ఉన్నా భూమిని అక్రమంగా ఇతరులకు ఆర్ ఐ కస్నా నాయక్ పట్టా చేయించారని ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి గార్లకు మొరపెట్టుకున్నారు సర్వే నెంబర్ 32 గల భూమిని , తెలుగుదేశం ప్రభుత్వ హయంలో 2005 సంవత్సరం లో గౌడ కార్మికుల సంక్షేమం కోసం కోసం తాటి, ఈత చెట్లు పెంచుకొనుటకు కోటివరాలు పథకం క్రింద నాలుగు ఎకరాల భూమిని ప్రభుత్వ నిధులతో కొనుగోలు చేసి గౌడ సంఘం పేరున రిజిస్టర్ చేయడం జరిగింది. ఇట్టి భూమి ని అప్పటి రెవెన్యూ అధికారి కస్నా నాయక్ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తుల పేరున క్రమంగా పట్టా పాస్ బుక్ చేసినారు. ఇప్పటి వరకు ప్రభుత్వం ఇచ్చే రైతు బందు వారే తీసుకుంటున్నారు. ఇట్టి భూమి పై బ్యాంకు లో లోను సైతం తీసుకున్నారు. ఈ రోజు జరిగిన సభ లో కస్నా నాయక్ పై గౌడ్ సంఘం సభ్యులు వినతి పత్రం ఇచ్చారు. వరంగల్ ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి మాట్లాడుతూ మీకు సంబంధించిన భూమి ఈ సంఘం పేరు మీద వచ్చే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు.భూమి ని రావూరు గౌడ సంఘం కు మార్పిడి చెపిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో పర్వతగిరి తహసిల్దార్ టి వెంకటస్వామి ఆర్ఐ కాస్నా నాయక్, సీనియర్ అసిస్టెంట్ సప్న రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# వ్యాక్సిన్, మందుల స్టాక్ నిర్వహణ క్రమ పద్ధతిలో నిర్వహించాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ స్వరాజు లక్ష్మి**



నాగర్ కర్నూల్ జూన్ 04 (వుదయం ప్రతినిధి) వ్యాక్సిన్ మందుల స్టాక్ నిర్వహణ క్రమ పద్ధతిలో నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ స్వరాజు లక్ష్మి జిల్లాలోని ఫార్మసీలకు సూచించారు బుధవారం నాడు జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో రోటాసిల్ వ్యాక్సిన్, ఐరన్ ఫోలిక్ మాత్రల, కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ . 2డోస్ రోటా సీల్ వ్యాక్సిన్లు కోల్డ్ చైన్ నిల్వ మరియు పంపిణి, మందుల నిలువ మరియు పంపిణీ చేయడం పద్ధతి ప్రకారం నిర్వహించాలని ఫార్మసీ అధికారులకు సూచించారు. ఈరోజు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేటులోని మినీ సమావేశ మందిరంలో జిల్లాలోని ఫార్మసీ అధికారులకు 2డోస్ రోటా సీల్ వ్యాక్సిన్ నిర్వహణ, అనిమియా ముక్తి భారత్ లో భాగంగా ఐరన్ ఫోలిక్ మాత్రలు , కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతుల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ గారు మాట్లాడుతూ మే నెల 11 వ తారీకు నుంచి చిన్నారులలో నీళ్లవిరేచనాల నియంత్రణకు రోటా వైరస్ వ్యాక్సిన్( ఒక మోతాదు) నుంచి రోటసిల్ వ్యాక్సిన్ ( రెండు మోతాదులు) కి మారుతున్నందున రోటసిల్ వ్యాక్సిన్ చిన్నారులకు నోటి ద్వారా ఎంత మోతాదులో ఇవ్వాలి, స్టాకు నిర్వహిన గురించి అవగాహన కలిగించారు. అనీమియా ముక్తు భారత్ కార్యక్రమంలో భాగంగా 6 -59 నెలల చిన్నారులకు కావలసిన ఐరన్ ఫోలిక్ సిరపులు, 5-19 సంవత్సరాల పిల్లలకు, గర్భవతులకు, బాలింతలకు, ప్రత్యుత్పత్తి వయసులో గల 15-49 సంవత్సరాలు వయసుగల మహిళలకు వినియోగించి గులాబీ మరియు నీలం రంగు ఐరన్ ఫోలిక్ మాత్రల సేకరణ, పంపిణీ మరియు నిలువ నిర్వహణ గురించి తెలియజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కల ఫార్మసీ అధికారులు ప్రతి మూడు నెలలకు ఒకసారి లబ్ధిదారులకు కావలసిన మాత్రలను ఏ విధంగా అంచనా వేసి ఆన్లైన్లో సెంట్రల్ మెడిసిన్ స్టోర్ కు ఇండెంట్ పెట్టాలి మరియు క్షేత్రస్థాయి సిబ్బందికి వారి అవసరమైన మేరకు ఏ విధంగా పంపిణీ చేయాలో అనే ప్రక్రియ గురించి శిక్షణ ఇచ్చారు. అలాగే కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతులైన నిరోద్, నోటి మాత్రలు , కాపర్- టీ , ఇంజక్షన్ అంతర తదితర అవసరమైన మందులను, పద్ధతులను కుటుంబ నియంత్రణ పోర్టల్ లో ఎఫ్. పి .ఎల్. ఎం. ఐ. ఎస్. పోర్టల్ లో ఇండెంట్ పెట్టాలి, ఏ విధంగా పంపిణీ చేయాలి తదితర ప్రక్రియ గురించి ఫార్మసీ అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ ఎం వెంకట్ దాస్ , జిల్లా టీకా కరుణ అధికారి డాక్టర్ రవికుమార్, జిల్లా మాత సంరక్షణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మణ్, జిల్లా ఫార్మసీ స్టార్ సూపర్వైజర్ సురేష్ కుమార్, జిల్లా వాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, ఫార్మసీ అధికారుల శిక్షకులు అనిత, డి. పి .ఎచ్. ఎన్. మంగమ్మ, వాక్సిన్ కోల్డ్ చైన్ మేనేజర్ దివ్య, జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఫార్మసీ అధికారులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ.

**-ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీతో ఆనందం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు.**
**-ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న పేదవారి సొంతింటి కల నెరవేరిన వేళ.**
**-ప్రజాభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయంగా.**
**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**









కోరుట్ల జూన్ 04 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ జిఎస్ గార్డెన్లో పట్టణానికి చెందిన 33 వార్డుల ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ తో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి పట్టణానికి చెందిన 33 వార్డుల్లో అర్హులైన 502 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ చేయడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని ప్రజా అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజల సొంతింటి కల సహకారం చేయడం కోసం ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి కనీసం అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు పంపిణీ చేయకుండా కేవలం తమ పార్టీ నాయకులకు కార్యకర్తలకు మాత్రమే పంపిణీ చేసిందన్నారు కోరుట్ల పట్టణంలో కేవలం 80 ఇల్లు మాత్రమే మంజూరు చేయగా అది కూడా తమ నాయకులకు కార్యకర్తలకు కట్టబెట్టారన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 18 నెలల వ్యవధిలోనే జనాభా ప్రాతిపదికన అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు పేదవారు కూడా సన్న బియ్యంతో కడుపునిండా తినాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేషన్ కార్డుదారులందరికీ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తుందన్నారు కొండ్రికర్ల బ్రిడ్జి నిర్మాణం కేవలం ఎన్నికల్లో ఓట్లు దండు పోవడం కోసం తమ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే బ్రిడ్జి నిర్మాణం చేపడతామని బాండ్ పేపర్ రాసి ఇచ్చింది కానీ గెలిచిన తర్వాత బ్రిడ్జి నిర్మాణం ఊసే లేకుండా పోయిందన్నారు కానీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 18 నెలల వ్యవధిలోనే 6 కోట్ల 80 లక్షల రూపాయల మంజూరు చేయించి బ్రిడ్జి నిర్మాణ పనులకు పునాది వేసిందన్నారు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో వార్డు ఆఫీసర్ల కృషి అభినందనీయమన్నారు ఇందిరమ్మ ఇంటికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాజీ మంత్రివర్యులు స్వర్గీయ రత్నాకర్ రావు హయాంలో కోరుట్ల పట్టణంలో సుమారు 5000 ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని కానీ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేవలం 80 మాత్రమే మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

మళ్లీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ద్వారా పట్టణంలోని 33 వార్డుల ద్వారా 502 మంది లబ్ధిదారులను ఎంపిక చేసిన పోసిటింగ్ పత్రాలు అందజేస్తున్నామన్నారు ఇంకా ఎవరైనా లబ్ధిదారులు రాని వారు ఉంటే వారికి కూడా త్వరలోనే అందేలా కృషి చేస్తామన్నారు కోరుట్ల నియోజకవర్గం లో ఇప్పటివరకు సుమారు మూడు కోట్ల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేయడం జరిగిందన్నారు ఎవరికి ఏ సమస్య ఉన్న నేరుగా తన వద్దకు వస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు వార్డు ఆఫీసర్లు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క నూతన రేషన్ కార్డును కూడా పంపిణీ చేయలేదని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వ్యవధిలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్ అందజేస్తుందన్నారు

# భద్రాచలం విచ్చేసిన సినీ నటుడు గగన్ విహారి




పినపాక నియోజకవర్గం జూన్ 4 (వుదయం ప్రతినిధి) పుష్ప సినిమా తో ఫేమస్ అయిన యక్టర్ గగన్ విహారి బుధవారం సీతారామచంద్రస్వామి వారి దర్శన భద్రాచలం పవన్ డాన్స్ అకాడమీకి వచ్చా సందర్భంగా గగన్ బాబు మాట్లాడుతూ సీతారామ స్వామి ని దర్శించుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని, చాలా ఏళ్ల క్రితం పుష్కరాల టైమ్ లో వచ్చానని అప్పుడుతో పోలిస్తే ఇప్పుడు టెంపుల్ చాలా డెవలప్ అయిందని..కొరియోగ్రాఫర్ పవన్ మంచి డాన్సర్ ని నేను హీరోగా చేస్తున్న చిత్రంలో ఒక పాట కొరియోగ్రాఫ్ చేయబోతున్నాడని..పవన్ భద్రాచలంలో ఇనిస్ట్యూట్ పెట్టి ఎంతోమందికి డాన్స్ నేర్పించడం గొప్ప విషయం అని, భద్రాచలం నుంచి ఎంతోమంది నటులు, డ్యాన్సర్లు వచ్చే తెలుగు సిని పరిశ్రమకు వచ్చి సక్సెస్ అయ్యారు, అలాగే ఇక్కడ నుంచి డాన్సర్లు సినీ పరిశ్రమంలోకి వచ్చి సత్తా చాటు కొని మంచి స్థానం లో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానిఅన్నారు.

# ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి కోరుట్లలో స్వాగతం పలికిన జువ్వాడి నర్సింగరావు

**జువ్వాడి నర్సింగరావు స్వగృహం జువ్వాడి భవన్ లో ఏర్పాటు చేసిన తేనేటి విందులో వివేక్ వెంకటస్వామి**









కోరుట్ల జూన్ 04 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ పర్యటనకు విచ్చేసిన చెన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామికి కోరుట్ల పట్టణ సాయిబాబా దేవాలయం వద్ద స్వాగతం పలికి ఆరపేట గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం మెట్ పల్లి పట్టణంలో గల జువ్వాడి నర్సింగరావు స్వగృహం జువ్వాడి భవన్ లో ఏర్పాటు చేసిన తేనేటి విందులో పాల్గొన్న చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాలతో సన్మానించారు అనంతరం ఆరపేట వై కన్వెన్షన్ హాల్ లో జరిగిన మాలలా గర్జనలో పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి మాజీ కేంద్ర మంత్రి పార్లమెంట్ సభ్యులు క్రీస్తు శేషులు గడ్డం వెంకట స్వామి (ఖాఖా)చిత్రపటానికి పూల మాలాలు వేసి నివాళులర్పించి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ని శాలువాతో సత్కరించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన మాలల గర్జన కార్యక్రమానికి విచ్చేసిన వివేక్ వెంకటస్వామికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినట్లు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు తెలిపారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగ్ రావు తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ఫార్మసీ ఆఫీసర్స్ సంబురాలు



నాగర్ కర్నూల్ జూన్ 04 (వుదయం ప్రతినిధి) జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ప్రభుత్వ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా స్వరాజ్య లక్ష్మి గారికీ అసోసిషన్ సభ్యులు ఫార్మసిస్ట్ నుండీ ఫార్మసీ ఆఫీసర్స్ గా గుర్తిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ కాపీలను అందించి కేక్ కట్ చేసి సంబరాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా స్వరాజ్య లక్ష్మి గారు మాట్లాడుతూ... ఫార్మాసిస్ట్ లను ఫార్మసీ అధికారులుగా గుర్తిస్తూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడం సంతోషమని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రలలో వైద్యుల తర్వాత అంతటి ప్రాధాన్యత కలిగిన పోస్ట్ ఫార్మిసి ఆఫీసర్స్ అని , జిల్లాలో కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఫార్మసీ అధికారుల కొరత ఉన్న రోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సమర్థంగా విధులు నిర్వహిస్తున్న ఫార్మసీ ఆఫీసర్స్ కు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా వెంకట్ దాస్ గారు, జిల్లా ఇమ్మ్యూనైజేషన్ అధికారి డా రవి కుమార్ నాయక్, ప్రోగ్రామ్ అధికారి డా. లక్ష్మణ్, తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బత్తినీ సుదర్శన్, సభ్యులు శరత్ బాబు, యాదయ్య, అశోక్, జిల్లా ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. సురేష్, సభ్యులు శ్రీనివాసులు, జికే.వెంకటేష్, బాలరాజ్, కుమార్,భగత్ సింగ్, అనిత , రజిని, రఘు, అనురాధ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# భూములను కాపాడేందుకే భూభారతి

**డిప్యూటీ తహసిల్దార్ వెంకటరమణ**



నాగర్ కర్నూల్ జూన్ 04 (వుదయం ప్రతినిధి) గత పది సంవత్సరాల బి. ఆర్. ఎస్ పాలనలో ధరణి చట్టం ద్వారా ఎంతో మంది కవులు, పట్టాదారు రైతులు ధరణిలో ఏర్పడిన సమస్యల కారణంగా ఎంతోమంది రైతులు మోసపోవడంతో వాటి పరిష్కరించుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి ఒక్కరైతుకు న్యాయం జరగాలని ఆకాంక్షతో నేడు భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని డిప్యూటీ తహసిల్దార్ వెంకటరమణ అన్నారు. అందులో భాగంగా బుధవారం జిల్లాలోని నాగర్ కర్నూల్ మండల పరిధిలోని పులిజాల గ్రామంలో భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ వెంకటరమణ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం భూ భారతి ఆర్వోఆర్ నూతన చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. . భూ భారతి చట్టం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రికార్డుల్లో ని తప్పుల సవరణకు తహసీల్దార్ కార్యాలయంలో సరిచేసుకునే అవకాశం కల్పించినట్టు తెలిపారు. ధరణి పోర్టల్ పార్ట్–బిలో ఉన్న భూములకు భూ భారతిలో పరిష్కరించేందుకు అవకాశం కల్పించినట్టు పేర్కొన్నారు. భూభారతిపై ప్రతీ ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దారులు వెంకటరమణ, రాములు రెవెన్యూ ఇన్స్పెక్టర్, మాసూమ్, జూనియర్ అసిస్టెంట్లు కాజా, విక్రమ్ రెడ్డి సాయిబాబు, పంచాయతీ కార్యదర్శి సునీత గ్రామ రైతు ప్రజలు రైతులు పాల్గొన్నారు

# శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో కూన గోవర్ధన్



మెట్ పల్లి జూన్ 04 (వుదయం విలేఖరి) మెట్పల్లి మండలం వేంపేట గ్రామంలో గంగామాత 19వ వార్షికోత్సవం సందర్భంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు ఇట్టి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పూన గోవర్ధన్ తో పాటు కలగడ గంగాధర్ పల్లికొండ గంగా నర్సయ్య వెంకట ముత్యాలు కల్లెడ ధర్మయ్య పల్లికొండ మురళి పల్లికొండ శ్రీను కళ్యాణ శ్రీనివాస్ గంగపుత్ర సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# నల్లబెల్లి లో వెలిసిన విద్య కుసుమం సింధూజ.

**జేఈఈ అడ్వాన్స్ లో గురుకుల విద్యాసంస్థల్లో స్టేట్ సెకండ్ ర్యాంకు.**
**ఆల్ ఇండియా ఎస్సీ కేటగిరీలో 336 ర్యాంక్..**
**చదువుకు పేదరికం అడ్డు కాదని నిరూపించిన సింధుజ.**
**సింధుజాను అభినందించిన గురుకుల విద్యాసంస్థల సెక్రటరీ వర్షిని ఐఏఎస్.**



పర్వతగిరి, ( వర్ధన్నపేట) జూన్ 4 (వృదయం ప్రతినిధి): వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన గోలి సింధూజ సోమవారం వెలుబడిన జేఈఈ ఫలితాల్లో ఐఐటి ఆల్ ఇండియా లో 12763 ర్యాంక్ సాధించగా, సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల కళాశాలలన్నింటిలో రాష్ట్రంలోనే రెండో ర్యాంకు సాధించారు. అలాగే ఐఐటి ఆల్ ఇండియా ఎస్సీ కేటగిరిలో 336 ర్యాంకు సాధించడంతో కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు విద్యా బోధన అందిస్తున్నాయని నిరూపించింది ఈ నిరుపేద విద్యార్థిని సింధుజ. ఈమె ప్రాథమిక విద్య ఒకటవ తరగతి నుండి 3వ తరగతి వరకు ఆర్డిఎఫ్ కల్లెడ. 4వ తరగతి విద్యోదయ హై స్కూల్ స్టేషన్ నెక్కొండ 5వ తరగతి నుండి పదవ తరగతి వరకు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పర్వతగిరి. ఇంటర్ ఎంపీసీ సీఎంవోఈ మడికొండ లో పూర్తి చేశారు. తల్లిదండ్రుల నేపథ్యం గోలి బాబు ప్రైవేట్ స్కూల్ టీచర్ తల్లి కవిత దినసరి కూలీ. బాబు 1989 నుండి 2015 వరకు వర్ధన్నపేట, పర్వతగిరి మండలాల్లోని పేద విద్యార్థులకు మ్యాథమెటిక్స్ ట్యూషన్ చెప్పి, ఎందరో విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దిన పేరు ప్రఖ్యాతులు ఉన్న వ్యక్తి. నాడు పాలిటెక్నిక్ పూర్తి చేసి, డిగ్రీ లో బీఎస్సీ (మ్యాథ్స్) హెచ్ పి టి పూర్తి చేశారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ప్రభుత్వ ఉద్యోగాన్ని పొందలేకపోయారు. అది గ్రహించిన సింధుజ తన తండ్రి ఆశయాన్ని నెరవేర్చాలనే తపనతో కృషి పట్టుదలతో కష్టపడి చదివితే పేదరికాన్ని జయించవచ్చునే సంకల్పంతో ఎలాంటి శిక్షణ లేకుండా జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో తన ప్రతిభను చాటుకున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. అంతేకాకుండా గురుకుల విద్యాసంస్థల విద్యార్థిని విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ లో అత్యుత్తమ ఫలితాలను సాధించారన్న సమాచారం తెలుసుకున్న గురుకుల విద్యాసంస్థల సెక్రటరీ అలుగు వర్షిని ఐఏఎస్ జాయింట్ సెక్రెటరీ సక్రు నాయక్ స్పెషల్ ఆఫీసర్ భూమయ్య సెంట్రల్ సోషల్ వెల్ఫేర్ కోఆర్డినేటర్ కిషోర్ లు బుధవారం హైదరాబాద్ సెక్రటేరియట్ లోని తన ఛాంబర్ లో స్టేట్ రెండవ ర్యాంకు సాధించిన సింధుజాను ఆమె తల్లిదండ్రులు కవిత బాబులను అభినందించారు. వారి ఉన్నంత విద్యకు ప్రభుత్వం తరపున అందవలసిన సహాయ సహకారాలను అందించడం కృషి చేస్తామని తెలిపారని సింధుజ తండ్రి బాబు తెలిపారు.

# మహిళల ఆర్థిక ప్రయోజనా లకు బ్యూటీషన్ శిక్షణ



వరంగల్, జూన్ 04(వుదయం జిల్లా ప్రతినిధి) : మహిళల ఆర్థిక ప్రయోజనా లకు బ్యూటిషన్ శిక్షణ ఎంతగానో ఉపయోగపడు తుందని ఎఫ్.ఎం. ఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ అన్నారు. బుధ వారం రోజున వరంగల్ నగరం లోని మండి బజార్ లో నాజ్ బ్యూటీ పార్లర్ ఆవరనం లో ఎఫ్ఎం ఎం సాంఘిక సేవా సంస్థ సహకారంతో 60 మంది నిరుపేద మహిళలు, బాలికల కు ఉచిత బ్యూటిషన్ కోర్స్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సిస్టర్ సహాయ మాట్లాడుతూ సమాజంలో మహిళల పైన, బాలల పైన అనేక రకాలుగా హింస జరుగుతుందని ముఖ్యంగా పేదరికం వల్ల అక్రమ వలస లకు వెళ్లడం ఉద్యోగ, ఉపాధి పేరిట అక్రమ రవాణాకు గురి కావడం అనేవి జరుగుతుంద న్నారు. ఇలాంటి సంఘటన లకు కారణమైన పేదరికాన్ని అధిగమించడానికి స్వయం ఉపాధి కార్యక్రమాలు ఉపయోగపడతాయని సిస్టర్ సహాయ పునరుద్ఘాటించారు. కార్యక్రమం లో నందు మై ఛాయిసెస్ ఫౌండేషన్ తెలుగు రాష్ట్రాల కోఆర్డినేటర్ జన్ను క్రాంతి అహరోను, సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్లు బత్తుల కరుణ, ఎర్ర శ్రీకాంత్ ,ఫైనాన్స్ మేనేజర్ అజయ్ కుమార్ నాజ్ బ్యూటీ పార్లర్ ట్రైనర్ సమ్రిన్ తో పాటు సుమారు 60 మంది మహిళలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన సురభి నవీన్ కుమార్



మెట్ పల్లి జూన్ 04 (వుదయం విలేఖరి) మేట్ పల్లి పట్టణ 26వ వార్డు భారతీయ జనతా పార్టీ నాయకులు కట్ట శ్రీకాంత్ సోదరుడు కట్ట హరీష్ మంగళవారం మరణించడంతో బుధవారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ తోపాటు భారతీయ జనతా పార్టీ మేట్ పల్లి పట్టణ అధ్యక్షులు బోడ్ల రమేష్ భారతీయ జనతా పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సీపీఐ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ లో రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘ కమిటీ ఏర్పాటు**
**మహాసభల సందర్భంగా ఇంటింటికీ సీపీఐ ప్రచార కార్యక్రమాలు నిర్వహిద్దాం**
**సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే, కూనంనేని సాంబశివరావు,**



హైదరాబాద్,జూన్04(వుదయం పతినిధి): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ లోని (మహారాజ గార్డెన్)లో 2025, ఆగస్టు 19–22 వరకు జరగనున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా షాపూర్ నగర్ ఏఐటీయూసీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ఆహ్వాన సంఘ సమావేశానికి సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశం సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ఎస్. బోస్ అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్ర మహాసభల నిర్వహణకు ఆతిథ్యం ఇచ్చిన సీపీఐ మేడ్చల్ జిల్లా సమితికి వారు అభినందనలు తెలిపారు. కుత్బుల్లాపూర్ లో జరగనున్న రాష్ట్ర మహాసభలకు జాతీయ నేతలు, అన్ని జిల్లాల నుండి దాదాపు 1000 మంది పార్టీ ప్రతినిధులు హాజరై, ప్రజా సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై, రాజ్యాంగం కల్పించిన పౌరుల ప్రాథమిక హక్కులపై, చర్చలు జరిపి తీర్మానాల రూపంలో భవిష్యత్ పోరాటాలకు మహాసభ వేదిక కానుందన్నారు. అందుకే రాష్ట్ర మహాసభల విజయవంతానికి ప్రతి కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రజల వద్దకు కరపత్రాలను పంచి, మహాసభల విజయవంతానికి హార్దిక, ఆర్థిక సహాయ సహకారాలు తీసుకొని, ప్రజలను భాగస్వామ్యం చేయాలని వారు పిలుపునిచ్చారు. అదే విధంగా మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను, అమాయక గిరిజనులను హతమారుస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను తక్షణమే నిలిపివేయాలని, కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని, సీజ్ ఫైర్ ను ప్రకటించాలని సీపీఐ డిమాండ్ చేస్తోందన్నారు. కాశ్మీర్ పహల్గాం లో దేశ పౌరులపై నలుగురు ఉగ్రవాదులు విచక్షణారహితంగా జరిపిన కాల్పుల ఘటనలో 27మందికి పైగా మరణించారని, అయితే కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఆ నలుగురు ఉగ్రవాదులను పట్టుకోకుండా చేతకాకుండా ఉన్నారని, కానీ దేశంలోని పౌరులు అమాయక ఆదివాసీలను హహనం చేయడం అప్రజాస్వామికమన్నారు. యుద్ధాన్ని అపానని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చెబుతున్న మాటలు వింటే , మన దేశ ప్రధాని నరేంద్రమోదీ ట్రంప్ కు దేశాన్ని తాకట్టు పెట్టారని ఆరోపించారు. భారత దేశ సార్వభౌమాధికారాన్ని తాకట్టు పెట్టిన మోదీకి దేశ ప్రధానిగా కొనసాగే నైతికత లేదని వారు విమర్శించారు. మాజీ ఎమ్మెల్సీ, సీపీఐ సీనియర్ నేత పీజే. చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర మహాసభల నిర్వహణ అంటే పార్టీ నూతనోత్సాహంకు, పార్టీ ఎదుగుదలకు తార్కాణం అని తెలిపారు.



**జన్నారం మొదటి మహిళా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన అనూష**

లేకరి) జన్నారం మండల మొదటి మహిళ ఎస్ఐగా గొల్లపల్లి అనూష బాధ్యతలు స్వీకరించారు. బుధవారం జన్నారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఆమె నూతన ఎస్సైగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై అనూష మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు మొదటి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ప్రజలు నిర్భయంగా పోలీస్ స్టేషన్ కు వచ్చి తమ సమస్యలు తెలుపాలని అన్నారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై అనూషకు పోలీస్ అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

# ఫార్మసీ ఆఫీసర్ జీ.ఓ నెం. 71 ఉత్తర్వులు ఇచ్చిన ముఖ్యమంత్రి కి, హెల్త్ మినిస్టర్ కి కృతజ్ఞతలు.

**ఫార్మసీ ఆఫీసర్స్ సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు కృషి చేస్తాము**
**తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్**
**రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్**






నాగర్ కర్నూల్ జూన్ 04 (వుదయం ప్రతినిధి)ఫార్మసీ ఆఫీసర్స్ సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఒత్తిడి సుదర్శన్ గౌడ్ అన్నారుబుధవారం నాడు జిల్లా కేంద్రంలోతెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ నాగర్ కర్నూలు అధ్యక్షుడు ఎమ్. సురేష్ కుమార్ అధ్యక్షతన కొల్లాపూర్ చౌరస్తాలోనీ ప్రయివేటు సమావేశ మందిరంలో ఫార్మసీ ఆఫీసర్స్ పండుగ సంబురాలు సమావేశం నిర్వహించారుఈ సమావేశానికి ముఖ్య అతిథులు గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బత్తినీ సుదర్శన్ గౌడ్, రాష్ట్ర అసోసియేషన్ సభ్యులు శరత్ బాబు, యాదయ్య , అశోక్, శరత్ బాబు, శ్రీహరీ పాల్గొన్నారురాష్ట్ర కమిటీ అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ మాట్లాడుచూ ఫార్మసిస్ట్ గత 40సం. లుగా ఎంతో ఆశ తో ఎదురు చూస్తున్న ఫార్మసీ ఆఫీసర్ కళ నెరవేర్చిన ముఖ్యమంత్రి కి, హెల్త్ మినిస్టర్ కు, వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి డా.క్రిస్టినా జడ్ చోంగ్తు కు, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డా. బి. రవీంద్ర నాయక్ గారలకు స్టేట్ ఫార్మసీ ఆఫీసర్స్ అందరి పక్షాన 'హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియ జేయుచున్నామని,రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఫార్మసీ ఆఫీసర్స్ కేక్ కట్ చేసి,స్వీట్స్ పంచుకుంటూ సంబురాలు చేసుకుంటున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఫార్మసిస్ట్ ల అన్ని సమస్యలు పరిష్కారం కొరకు, ఫార్మసీ ఆక్ట్ 1948,,సెక్షన్ 42 అమలు చేయాలని, మందులు ఉన్న ప్రతీ చోట ఫార్మసీ ఆఫీసర్స్ ని నియమించాలని,ఫార్మసీ ఆఫీసర్స్ ప్రధాన సమస్యలైన భస్తీ ధవఖానాల్లో ఫార్మసీ ఆఫీసర్స్ ను నియమించాలని,పల్లె ధవా ఖానాల్లో ఫార్మసీ ఆఫీసర్స్ ను నియమించాలని, ప్రతి జిల్లా లో డి వి ఎల్ యం లలో సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ లను నియమించాలని, ప్రతి జిల్లా డి.యం. హెచ్.ఓ ఫార్మసీ స్టోర్స్ లో రెగ్యులర్ ఫార్మసీ ఆఫీసర్స్ మరియు సీనియర్ ఫార్మసీ ఆఫీసర్, మరియు జిల్లా ఫార్మసీ ఆఫీసర్ పోస్ట్ లు మంజూరు చేయాలని,ప్రతి జిల్లా టీచింగ్ ఆసుపత్రు లలో సీనియర్ ఫార్మసీ ఆఫీసర్స్ రెండు పోస్టులు,మరియు జిల్లా ఫార్మసీ ఆఫీసర్స్ రెండు పోస్ట్ లు, మరియు ఫార్మసీ ఆఫీసర్స్ పన్నెండు పోస్ట్ లు మంజూరు చేయాలని,జిల్లా ఫార్మసీ ఆఫీసర్స్ పోస్ట్స్ అన్ని జిల్లాల్లో ని టీచింగ్ ఆసుపత్రులలో కాళీ గా ఉన్నాయని,ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ప్రభుత్వము ఇచ్చిన సర్కులర్ ప్రకారం 13సం. లు సర్వీస్ పూర్తి చేసిన ఫార్మసీ ఆఫీసర్ లకు సీనియారిటీ ప్రకారం ఖాళీ గా ఉన్న జిల్లా ఫార్మసీ ఆఫీసర్ పోస్ట్ లలో నియమించాలని ముఖ్యమంత్రి కి, హెల్త్ మినిస్టర్ కి విజ్ఞప్తి చేశామని మన ఫార్మసీ ఆఫీసర్స్ సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఫార్మసీ ఆఫీసర్స్ ప్రధాన సమస్యలు పరిష్కారం కొరకు, ఫార్మసీ చట్టాలు అమలు చేయుటకు త్వరలో స్టేట్ కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ని, హెల్త్ మినిస్టర్ ని కలిసి రీప్రజెంటేషన్ ఇచ్చి మాట్లాడి సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయుటకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. పీ ఆర్ సీ లో కూడా మెరుగైన జీత భత్యాలు రావడానికి డైరెక్టర్ ఆఫ్ హెల్త్ గారితో కమిటీ చైర్మన్ గారికి రికమెండ్ చేయించి నామని కాబట్టి ఈసారి మంచి వేతనాలు వస్తాయని ఆశిస్తున్నామని తెలిపారు. యన్ హెచ్ యం కాంటాక్ట్, అవుట్ సోర్సింగ్, వివిధ ఏజెన్సీ ల ద్వారా పని చేస్తున్న ఫార్మసీ ఆఫీసర్స్ అందరినీ రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వం నకు పలు దపాలుగా వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది అని త్వరలో నే అందరికీ ప్రభుత్వం నుండి మంచి నిర్ణయం వెలుబడు తుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఫార్మసీ ఆఫీసర్ జీ. ఓ రావడానికి అను నిత్యం నా వెన్నంటి ఉండి నాకు సహకారం అందించిన స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ జాలిగామ అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల శరత్ బాబు,ప్రధాన కార్యదర్శి జె. సురేష్, కోశాధికారి యాదయ్య, గౌరవ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, సలహా దారులు అహ్మద్ ఉల్లా ఖాన్, ముత్తార్ మోహినుద్దీన్ మరియు రాష్ట్ర కార్య వర్గ సభ్యులకు,మరియు అన్ని జిల్లాల కార్యవర్గ సభ్యులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. స్టేట్ వర్కింగ ప్రెసిడెంట్ కందకట్ల శరత్ బాబు మాట్లాడుచూ ప్రతీ పీ. హెచ్.సీ లో ముగ్గురు ఫార్మసీ ఆఫీసర్స్ ని నియమించాలని,.ప్రతీ ఫార్మసీ ఆఫీసర్ కు అతడి సర్వీస్ లో కనీసం మూడు ప్రమోషన్స్ ఇవ్వాలని,ఇన్ సర్వీస్ ఫార్మసీ ఆఫీసర్ ల కు వారి విద్యా ర్హతలు ఆధారంగా డైటిసీ యన్, డ్రగ్స్ ఇన్స్పెక్టర్, డ్రగ్స్ అనాలిస్ట్ పోస్ట్ లలో ప్రాధాన్యత కల్పించాలని, ఫార్మసీ ఆఫీసర్స్ కు న్యాయం చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఫార్మాసి ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.సురేష్ కుమార్ మాట్లాడుతూ... ఫార్మసీ ఆఫీసర్ రావడానికి అహర్నిశలు కృషి చేసి ముఖ్యమంత్రి ని, హెల్త్ మినిస్టర్ ని, ప్రిన్సిపల్ సెక్రటరీ ని స్వయంగా కలిసి రీప్రజెంటేషన్స్ఇచ్చి ఒప్పించి 14 నెలలు కాలం లోనే ఫార్మసీ ఆఫీసర్ గా పేరు మార్పు చేయించి జీ.ఓ తీసుకు వచ్చిన స్టేట్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్ గౌడ్ మరియు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా ఫార్మసీ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాసులు, జి.కె. వెంకటేష్, బాలరాజ్, కుమార్, కుమార చారి, అనిత, మాధవి, రజిని, అనురాధ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల ఫార్మసి ఆఫీసర్స్ అధ్యక్షులు గోవర్ధన్, ప్రసాద్, హనుమంత్, అశోక్ రెడ్డి, ఇతర ఫార్మసీ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే...

**సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్**



కోరుట్ల జూన్ 04 (వుదయం ప్రతినిధి) వయోవృద్ధులైన కన్న తల్లిదండ్రుల పోషణ సంరక్షణ బాధ్యత పిల్లలదేనని విస్మరిస్తే శిక్షార్హులేనని జైలు శిక్ష జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ హెచ్చరించారు బుధవారం కోరుట్ల డివిజన్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టం పై అవగాహన సమావేశంను నిర్వహించారు ముఖ్య అతిథిగా పాల్గొన్న హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వృద్ధుల సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తు వేధింపులకు గురి చేస్తున్న వారికి నోటీసులు ఇచ్చినా హాజరు కాని వారికి తీర్పులు పాటించని వారికి 6 నెలల వరకు జైలు శిక్ష తో పాటు జరిమాన విధించే వీలు చట్టంలో ఉందన్నారు చట్టంలోని ముఖ్య అంశాలను వాల్ పోస్టర్లు కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తున్న కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం కార్యవర్గాలను అభినందించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం ఉపాధ్యక్షులు ఎండి యాకూబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల అశోక్ రావు కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్ కోశాధికారి ఎన్ లక్ష్మీ నారాయణ అసోసియేట్ అధ్యక్షులు రాజేశ్వర్ గౌరవ సలహాదారు గుంటుక సాంబమూర్తి వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారాం ఉపాధ్యక్షులు ఎండి సైఫోద్దీన్ సంయుక్త కార్యదర్శి టి రాజయ్య జిల్లా సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్ వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

మానకొండూరు,జూన్04(వుదయం ప్రతినిధి): శంకరపట్నం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండలం పార్టీ అధ్యక్షులు గోపగోని బసవయ్య గౌడ్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. పలు గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చి బసవయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, కేక్ కట్ చేసి భారీ ఎత్తున బాణాసంచా పేల్చి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సైను కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు

ఖమ్మం, జూన్ 4(ఎ.ఎం.ఎస్): తల్లాడ మండలం స్థానిక పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటకృష్ణను తల్లాడ మండలం కాంగ్రెస్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, ఎర్రి కృష్ణారావు, కటికి కిరణ్ కుమార్, షేక్ జమాల్, రవి కిషోర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు 17 మంది గైర్హాజరు

మంచిర్యాల, జూన్04(వుదయం ప్రతినిధి): మంచిర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఇంటర్మీడియట్ సప్లమెంటరీ ప్రాక్టికల్ పరీక్షలకు 17 మంది గైర్హాజరయ్యారు.

ఉదయం జనరల్ విద్యార్థులకు పది మందికి అందరూ హాజరయ్యారు. ఒకేషనల్ పరీక్షకు 26 మందికి గాను 14 మంది హాజరుకాగా 12 మంది రాలేదు. మధ్యాహ్నం నిర్వహించిన ఒకేషనల్ పరీక్షకు 9 మందికి ఐదుగురు గైర్హాజరైనట్లు డీఐఈఓ అంజయ్య తెలిపారు.

# రైతులు వివరాలను నమోదు చేసుకోవాలి

నిర్మల్, జూన్04(వుదయం ప్రతినిధి):ప్రభుత్వ రైతు పథకాలను వినియోగించుకునేందుకు రైతులు ఫార్మర్ రిజిస్ట్రీలో వివరాలను నమోదు చేసుకోవాలని జన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, పొన్కల్ ఏఈఓ త్రిసంధ్య అన్నారు. బుధవారం ధర్మారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పేర్లను నమోదు చేశారు. కేంద్ర, ప్రభుత్వ పథకాల లబ్ధిని ఫార్మర్ రిజిస్ట్రేట్ ద్వారా రైతులు పొందవచ్చని సూచించారు.